# రాధహృదయం

వేల్చూరు వేణుగోపాల్



సాయంకాలం ఏడుగంటలు దాటివుంటుందేమో! బహుళ ద్వితీయ నాటి చంద్రుడు చెట్లకు మత్తెక్కిస్తున్నాడు. సముద్రము మీదినుంచి చల్లని పిల్లగాలులు వీస్తున్నయ్. ఆకాశంలో అక్కడక్కడ నక్షత్రాలు మెరుస్తున్నయ్. వాతావరణమంతా ఉల్లాసంగా వుంది. నేను సముద్రతీరము నుండి క్రొత్తగా పెళ్ళాడినవాడు భార్యను విడువలేక, విడువలేక బయలుదేరినట్లు బయలేరాను. నా కారుతలుపు తెరుస్తున్నంతలో "రఘుగారూ" అన్న మృదువైన కంఠం నావెనుక పలికింది. ఇంతటిమహాపట్నంలో నన్ను మా యింట్లో పిలిచే పేరుకు 'గారూ' కలిపి పిలిచేవా రెవరా అని ఆశ్చర్యపడి వెనక్కు తిరిగి చూశాను.

ఎవరో అమ్మాయి. కొంచెం ఎఱ్ఱగా వుంటుంది. ఏమంత పొడగరి కాదు. మొత్తం మీద నావరకు అందకత్తెల్లోకి జమే. ఆమె నీలం పట్టుచీర, దానికి తగిన బ్లౌజు ఆమెకు మరింత అందాన్ని చేకూర్చాయనిపిస్తుంది. ఆమె యూనివర్శిటీలో బి. యస్‌సి. స్టూడెంటు. స్టూడెంటు నన్ను పేరుపెట్టిపిలిచిందా అని కాసేపు తికమకపడ్డాను. ఆమెఅందాన్ని నేనాస్వాదిస్తున్నానేమో— ఆమెకు సిగ్గేసినట్టుంది. మొహం క్రిందకు దించేసి "నేనే పిలిచానండీ మేష్టారూ!" అంది పరిశోధన విద్యార్థినిలాగ! రెండు క్షణాలు నిమిషాలలాగే గడిచాయి. ఇక నా తట్టుకోలేక "ఏమండీ" ఎవరని ప్రశ్నించాను. ఆమె 'ఏమీ లేదండీ' అని తప్పించుకోజూసింది. కాని 'రండి నా కార్లో కూర్చుందాం' అంటూ తలుపు తెరిచాను. ఆమె 'థాంక్స్' అంటూ వచ్చి ఫ్రంటు సీటులో కూర్చుంది. నేను స్టీరింగుముందు కూచుంటూ "మీ రెక్కడకు వెళతారండీ" అన్నాను. 'టీ నగరం'డీ అన్న దామె తన ముఖంమీద పడుతున్న వెంట్రుకలను సవరించుకుంటూ.

ఇంకా నా కేమి తెల్సి రానట్లుగా వుందేమో. ఆమె ఉన్నట్లుండి—"మీకు నన్ను ఇంకా గుర్తు రాలేదాండీ! నేను [illegible]యినండీ! మనం మా మామయ్యగారి కూతురు రంజనిపెళ్ళిలో కలుసుకున్నాం. జ్ఞాపకంలేదా మేష్టారూ!" అంది.

అంతే! నా బుర్ర కలకత్తా మెయిల్ లాగ ఆరేళ్ళు వెనక్కు పరుగులెత్తింది. ఆ సంవత్సరము నేను ఇంటర్మీడియట్ రిపేసై ఎం.బి.బి.ఎస్ కి అప్లయ్ చేశాను. ఆ సంవత్సరము సీటు రాలేదు. కాబట్టి ఇంట్లోనే మకాం వేశాను. నవంబరు నెలలో ననుకుంటాను మా అక్కయ్య కూతురు రంజని పెళ్ళికి పిలుపువచ్చింది. నేను పెళ్ళిరోజునవే తిరుపతికి వెళ్ళాను. ప్రథమదర్శనం మా చిన్నన్నయ్యదే! కాసేపు కాలక్షేపం కోసం దేవాలయంవైపు వెళ్ళాము. అక్కడ నీలంపటు జరీ లంగా, బ్లౌజు, నైలాన్ పరికిణీతో కనిపించింది అమ్మాయి. నా కన్నులా అమ్మాయి కన్నులతో ఏమి మాట్లాడినాయో గానీ అడిగినా కూడా చెప్పనన్నాయి. మనస్సు మాత్రం 'ఎవరో' అనుకున్నాను.

తర్వాత పెళ్లి సమయంలో మనవాళ్ళెవరు వచ్చారో లెక్క వేద్దామని పందిరి అంతా కలయజూస్తున్నా. గుడిలో కనిపించిన అమ్మాయి మా పెద్దక్కయ్యగారికుమార్తెతో మాట్లాడుతోంది. అయితే 'అంతా మనవాళ్లే' ననుకున్నా! అప్పట్నించీ ఆఅమ్మాయి మరుసటిరోజు హృదయం వంకా అప్పుడప్పుడూ తటపటాయిస్తూనే ఉండేంది. ఆ అమ్మాయి కావాలనే నాకు తటపటాయిస్తూందేమో అనుకున్నాను నేను. మా అక్కగారి (పెదతల్లి కుమార్తె) భర్త మా నాన్నతరపున బంధుత్వంలో నాకు అన్నగారవుతారు. అందుకని మారంజనికూడా నన్ను మామయ్య అని, అన్నయ్యఅని రెండువిధాలుగా పిలిచేది. నేను తమాషాగా మారంజని నన్నుపిలిస్తే మామా, అన్నాముందు చెప్పు చూద్దాం అంటూ ఉడికించేవాడిని. వీళ్లంతా మామాటలకు ముసిముసినవ్వులు నవ్వేవారు. ఆ గ్రూపులో యీ అమ్మాయి కూడా కొంచెం కొంచెం పాల్గొనేది.

మా అక్కగారి పెద్దల్లుడు కృష్ణగారు, నేను, మా చిన్నన్న మేము ముగ్గురంకలిసి

# ★ రాధహృదయం ★

లెక్చర్లకొచ్చేవాళ్ళం. కృష్ణగారు చాల తమాషాగా మాట్లాడుతారు. మేం నోట్సన్నీ ఒక్కొక్కటిగా గంటకోసారి తఃఖీ చేస్తుండేవాళ్ళం. కృష్ణగారు కూడా మా అక్కయ్యకు కొత్తల్లుడు కావడంమూలాన బంధువులందరూ ఆయన్నెక్కువగా పలకరించేవాళ్లు. మేం మాట్లాడేమాటల కందరూ విరగబడి నవ్వుతూండేవారు.

మర్నాటి ఉదయం ఆ అమ్మాయి వాళ్ల పినతల్లితో కలసి మదరాసు వెళ్ళిపోతూంది— ఎనిమిదిగంటల ప్రాంతాల్లో! ఆ సమయానికి మేం ముగ్గురం నోట్లలు ఒకటి అర్జంటుగా తఃఖీ చేయవలసివచ్చి సత్రంలోనుండి బయటకు వస్తున్నాం. కొత్తల్లుడైన కృష్ణగారు మాతో ఉండడంమూలాన వాళ్లు మమ్మల్ని ద్వారందగ్గర నిలిపి కృష్ణగారిని త్వరలో తమయింటికోసారి రావలసిందిగా ఆహ్వానిస్తూ ఒక్కొక్కరే వీడ్కోలు తీసుకొంటున్నారు. ఆ అమ్మాయి కూడా ఫలానా ఊరికి ఫలానా వారింటికోసారి వచ్చిపొండి! అన్నది నన్ను ఓరకంటితో చూస్తూ! నేనప్పుడనుకొన్నా! ఆ అమ్మాయి నన్ను పిలిచిందా, కృష్ణగారి నాహ్వానించిందా? అని. ఆరోజే నేనుకూడా మా ఊరికి బయలు దేరి వచ్చేశాను.

ఆ సంవత్సరమంతా యింట్లోనే గడిపేశాను. తర్వాత మార్చిలో నేను మా అన్నయ్యగారింటికి హైదరాబాదు వెళ్లిపోయినాను. జూన్‌లో విశాఖపట్నం చేరుకున్నాను. తర్వాత ఐదేండ్లు సాఫీగా గడిచిపోయింది కాలేజి జీవితం బాగా రుచి చూశాను. ఎమ్. ఎస్. సి. (ఆనర్సు) పూర్తయింది. ఆ సంవత్సరమే మద్రాసులో లెక్చరరుగా చేరడం పి. హెచ్ డి. సంపాయించడం జరిగింది. మరలా యిన్నాళ్ళకిక్కడ మేమిద్దరం కలిసికొన్నాం.

ఈ ఆలోచనలతో దాదాపు పదినిమిషాలు గడిచాయేమో — "ఏమండీ చాల దీర్ఘంగా ఆలోచిస్తున్నారు." అన్నదామె. "అబ్బే యేమీ లేదం"టూన్నాను నేనింకా నా ఆలోచనల్నుంచి బయటపడకుండానే. అప్రయత్నంగా నా చేతివ్రేళ్ళు స్టార్టరును నొక్కాయి. కారు ముందుకు దూసుకుపోతోంది. మెర్క్యురీ లైట్లొక్కొక్కటిగా వెనక్కు పరుగులెడుతున్నాయ్.

"ఏమండీ మీ పేరు తెలుసుకోవచ్చునా?" అన్నాను నేను అప్రయత్నంగా.

"రాధ" అన్నదామె ముక్తసరిగా.

"నా పేరు మీకెలా తెలుసండీ" సంభాషణ పొడిగించాలని అడిగా, మొదట్లో నా పేరుపెట్టి పిలిచింది కాబట్టి.

"ఆనాడు పెళ్లిలో మీ అన్నగారు మిమ్మల్ను పిలుస్తుంటేగా తెలుసుకొన్నా" అన్నదామె.

"ఇంకా జ్ఞాపకముందా?" అన్నాను నేనాశ్చర్యంగా.

"ఎందుకుండదండీ!" అన్నదామె ద్వంద్వసమాసాన్ని ప్రవేశపెడుతూ!

ఇంతలో 'టి' నగర్ వచ్చింది. ఆమె దిగింది "థేంక్సండీ" అంటూ. నేను "నో మెన్షనండీ" అని ఆక్సిలేటరు తొక్కబోతున్నా—ఆమె "మీ యిల్లెక్కడండీ" అన్నది. "అడయార్‌లో ఉత్తరపు చివర వీధి" జవాబిచ్చాను. "అయితే మీకూ, మీ కారుకూ చాల శ్రమ యిచ్చానండీ" అంది. నేను—"మీ రిక్కడే వుంటున్నారా?" అన్నాను.


"లేదండి. ఇక్కడ కొత్త పనుండి దిగాను. నేను ట్రిప్లికేనులో మా పెదనాన్న గారింటిలో ఉంటున్నానండీ" అన్నది ఆమె.

"రేపు ఆదివారం మా యింటికి రావాలండీ" అన్నాను నేను.

"అబ్బో చాల దూరమండీ మీ యిల్లు. అయినా తప్పనిసరిగా వస్తానండీ" అని "మరి వెళ్ళొస్తానండీ" అంటూ బయలుదేరింది. సెలవు చెప్పి నా కారును ముందుకు దూకించాను. ఆ రాత్రి రాధ కలాంటి కల లొచ్చాయో నేనడగలేదు కాని నాకు మాత్రం మధురమైన కల లొచ్చాయి.

* * *

మరునాటి ఆదివారం. అక్టోబరు నెల కావడంమూలాన వాతావరణం ఉదయం ఎనిమిదిగంటలకు చల్లగానున్నది. తోటలో ఇంటిపెరట్లోనా అని పడే నీడలో సోఫాలో పడుకొని యేదో ఆలోచిస్తున్నాను — కళ్ళు మూసుకొని. తోటలో రకరకాలపూలవాసన భ్రమరాలకు మత్తెక్కిస్తోంది. రాధ వెనకాతే

ఇంటర్ నేషనల్ ఫ్రాంఛైసెస్ ప్రైవేట్ లి. కలీనా, శాంతాక్రుస్ (ఈస్టు) బొంబాయి-25.
R 1-60

వచ్చి "కేస్తాకూ! నిద్ర పోతున్నారా!" అంది.

"లేదండీ ఏదో విషయంగూర్చి ఆలోచిస్తూ కూర్చున్నాను" అని "రండి లోపలికి వెళ్లుదాం" అని లోపలికి దారితీశాను.

"నేను రాకపోతే మరవబోస్తారండీ, యీ యింట్లోకి" అంటూ స్వతంత్రంగా యింట్లో కొచ్చింది. కాసేపు యిల్లంతా చుట్టూ కలయజూచివచ్చి సోఫాలో సావకాశంగా కూర్చుంది. ట్రేలో రకరకాల బిస్కట్లుంచి ఫ్లాస్కులో కాఫీ కప్పుల్లోకి వంచబోయాను. ఆమె నా చెయ్యి పట్టుకొని వారిస్తూ ఫ్లాస్కు తన చేతిలోకి తీసికొని "యిది నేను చేయవలసినపనండీ మాష్టారూ" అంటూ కాఫీ కప్పుల్లోకి వంపింది. ఆమె స్వతంత్రానికి నే నాశ్చర్యపోయినా అభినందించలేకపోయాను. తొమ్మిది గంటల ప్రాంతంలో మా కాఫీ సేవ పూర్తయింది.

తరువాత మేము చాలసేపటివరకు మాటలాడుకుంటూ కూర్చున్నాం. మా చర్చలు కళాశాల పాఠాలు, రాజకీయాలనుండి సినిమా ప్రేమకథలవరకు జరిగాయి. పదకొండుగంటల ప్రాంతంలో "ఇక వెళ్తానండీ" అంటూ లేచింది రాధ.

"అప్పుడే! వీలుకాదు. మనం మనం బంధువులం. మీ రీరోజు మాయింట్లో నాతో భోజనం చేయకుండా మిమ్మల్ని పంపేది లేదు" అన్నాను నేను.

"మీరే వంట చేస్తారా!" అంటూ చిరునవ్వు నవ్వింది రాధ.

"వంటలక్క ఉందోయ్," అన్నాను నేను.

"అరే! వంటలక్క ఉంటే చాయలేకన్పించడంలేదే" అంది రాధ ఆశ్చర్యంతో.


"కిచన్ చాల లోపల ఉందండీ" అన్నాను నేను.

"ఏమండీ నన్ను 'అండీ' అని గౌరవించకండి. మీరు 'అండీ' అంటే నాకేదోయిదిగా వుంది. రాధ అని పిలవండి. నేను మీ శిష్యురాలను కదూ!" అంది రాధ చనవుగా.

"సరేనండీ" అనబోయి సరిదిద్దుకొని "అలాగే రాధా! కూర్చోని మాట్లాడు" అన్నాను నేనుకూడ కూర్చుంటూ.

అనుకొన్న ప్రకారం భోజనంచేసి చాలసేపటివరకూ తీరిగ్గా వివిధ విషయాల మీద మాట్లాడుకుంటూ కూర్చున్నాం. రాధ కూడా యింట్లో చెప్పివచ్చినట్లుంది. వెళ్లాలని తొందరచేయలేదు. సాయంకాలం కార్లో రాధను ట్రిప్లికేన్‌లో వదలి తిరిగి యింటికి వచ్చేశాను.

ఇలా చాలరోజులు గడిచాయి. మేమిద్దరం బంధువులమని కళాశాలలో కూడా అందరికీ తెలిసిందికాబోలు. కార్లో ఒకటిగా వెళ్ళినా కూడా మా గురించి అంతగా ఆలోచించినవాళ్ళుండరని నా అభిప్రాయం. లేకపోతే యీపాటికి నీలాకాశంలో తెల్లని



మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి మొన్న 20వ తేదీన తెనాలి వచ్చినప్పుడు సప్తాశ్వములు పూన్చిన రథంపై నాయకు లిరువురిని పురవీధులగుండా ఊరేగించారు. పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ ఆలపాటి వెంకటరామయ్య రథసారథ్యం వహించారు.

చుక్కలాగా కాలేజి తెల్లని గోడలపైన నల్లని అక్షరాలు కనిపించేవేమో. మేము కూడా కలిసి పిక్నిక్కులు, సినిమాలు, ఎక్సిబిషన్లు చూస్తుండేవాళ్ళం. ఎంత మంది మమ్మల్ని దంపతులనుకున్నారో మరి!

ఆరు మాసాలు గడిచాయి. రాధకు ఫైనల్ పరీక్షలొచ్చాయి. నాతో తిరుగుతూ కూడా రాధ బాగా చదువుతుండేది. వేసవి సెలవులు కూడా రాబోతాయ్. ఒకనాడు మా అన్నయ్యకో ఉత్తరం వ్రాశాను. "ఫలానా వాళ్ళ రాధ మనకు దూరపుబంధువు. మంచి అమ్మాయి. తెలివైనది. బి. యస్. సి. చదువుతోంది. నాకు నచ్చింది. మీరైతే సంబంధం స్థిరపరచేది" అని.

గురువారంలో నే మా అన్నగారి వద్దనుండి జవాబు వచ్చింది ఇన్నాళ్ళకు నాకు పెళ్ళి ఊహ కలిగినందుకు సంతోషమని. సంబంధం స్థిరపరచడానికి ప్రయత్నిస్తున్నానని వ్రాశారు. రాధ కూడా వాళ్ళింటికి ఉత్తరం వ్రాసిందేమో సంబంధం శీఘ్రంగా స్థిరపడింది. మే నెలలో వివాహం స్థిరమైంది.

రాధ వాళ్ళ తల్లిదండ్రుల కొక్కతే కుమార్తె కావడం మూలాన పెళ్ళి ఆడంబరముగనే జరిపించారు. జూన్‌లో పరీక్షా ఫలితాలొచ్చాయి. రాధ సెకండ్ క్లాసులో పాసయింది.

ఆగస్టు నెలలో రాధ కాపురానికొచ్చింది. రాధ వచ్చాక యిల్లు కళకళలాడింది. మొదటిరోజు రాధ అంది — "ఏమండీ! నేను ఏనాడో మీ భార్యనైపోయాను. కాని యిన్నాళ్ళకు మన పెళ్ళి జరిగింది" అని.

"నీ మాటలు నాకు సరిగా అర్థంకావడంలేదు రాధా"! అన్నాను రాధతో.

రాధ మళ్ళా అందుకొంది—"మన రంజని పెళ్ళి రోజునే నేను మిమ్మల్ని నా భర్తగా స్వీకరించాను, ఆ పెళ్ళికి నేను, మీరు మాట్లాడుకొని వచ్చినట్లున్నాం. రంజని మన యింటి ఆడపడుచు. మన జీవితాలను కలిపిన అనుబంధము. రంజని లేకపోతే మనమిలా కలుసుకొనే వాళ్ళమా?" అంది.

నేనలాగే రాధ ముఖంలోకి చూస్తూ "పదేళ్ళుగా మేము భార్యాభర్తల మన్న మాట" అనుకుంటూ "రాధా! మన పెళ్ళయి పదేళ్ళయిందిగా! నాకో ఆపిల్ పండివ్వరాదూ!" అన్నాను.

"మరో రెండేళ్ళు నిదానించండి" సిగ్గుతో తలవంచుకొని నా తలవెంట్రుకల సవరిస్తూ అంది రాధ. మూర్ఖా చాలమంచి దనుకొన్నాను నేను మనస్సులో!